విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, బుధవారం 16, ఆగస్టు 2023

ప్రధాని మోడీ కార్పొరేట్లకే పనిచేయడం తగదు

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాల నాగేశ్వరావు

విశాలాంధ్ర - నంద్యాల : ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఢిల్లీలో జాతీయ జెండా ఎగరవేస్తున్నారు కానీ ఆయన కేవలం కార్పొరేట్లకే పనిచేస్తున్నారని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాల నాగేశ్వరావు ఆరోపించారు.మంగళవారం 77వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జిల్లా సీపీఐ కార్యాలయం ఎదుట జాతీయ జెండా ఎగరవేసి స్వతంత్ర దినోత్సవ వేడుకలను సీపీఐ జిల్లా నేతలు ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాల నాగేశ్వరావు, సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.రామాంజనేయులు ముఖ్య అతిధులుగా పాల్గొని జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లాకార్యదర్శి రంగనాయుడు, జిల్లా సహాయ కార్యదర్శి బాబా ఫక్రుద్దీన్, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రసాద్, భాస్కర్, నాగరాముడు, ధనుంజయ్, రైతు, వ్యవసాయ కార్మిక సంఘం, ఏఐటీయూసీ, ఎఐఎస్ఎఫ్, ఎఐవైఎఫ్, సీపీఐ ప్రజా సంఘాల జిల్లా నాయకులు, సీపీఐ జిల్లా సమితి సభ్యులు పాల్గొన్నారు. ఈసందర్భంగా సీపీఐ రాష్ట్ర సహాయకార్యదర్శి ముప్పాల నాగేశ్వరావు మాట్లాడుతూ ఎంతోమంది అసువులుబాసి, ఎంపీలు, ఎమ్మెల్యేలు రాజీనామా చేసి సాధించుకున్న విశాఖఉక్కును కేంద్రం అమ్మకానికి పెట్టడం సిగ్గుచేటన్నారు. విశాఖ నుండి ఆగస్టు 17 నుండి ప్రారంభమయ్యే బస్సుయాత్ర సెప్టెంబర్ 1న నంద్యాలకు చేరుకుంటుందని, ఈ బస్సుయాత్రను విజయవంతం చేయాలని ముప్పాల నాగేశ్వరావు పిలుపు నిచ్చారు.

ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-డోన్ : పట్టణంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మంగళవారం నక్కి రామన్న కార్యాలయం ముందు ఘనంగా 77వ స్వాతంత్ర దినోత్సవ జాతీయ పతాకాన్ని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కౌన్సిలర్ పి సుంకయ్య ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి ఎస్.పులి శేఖర్, మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి ఆర్ సుగుణమ్మ, ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్.లక్ష్మీనారాయణ, రైతు సంఘం జిల్లా కార్యదర్శి నారాయణ, ఏఐటీయూసీ అధ్యక్ష కార్యదర్శులు పుల్లయ్య, అబ్బాస్, కే.చంద్రశేఖర్, రామ్మోహన్,రాఘవేంద్ర, లక్ష్మీదేవమ్మ, రాజి, ఏఐఎస్ఎఫ్ నాయకులు సిద్దు, రవి,సీపీఐ నాయకులు సంజప్ప, కరీం తదితరులు పాల్గొన్నారు.

జెండా ఆవిష్కరిస్తున్న సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు

మహనీయుల త్యాగాలు మరవవాదు

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఉపముఖ్యమంత్రి అంజాద్‌బాషా యువతకు హితబోధ

విశాలాంధ్ర - నంద్యాల:భారత స్వాతంత్ర్య పోరాటంలో తమ ప్రాణాలు సైతం లెక్క చేయకుండా బ్రీటీషు వారికి రొమ్ముళొడ్డి వీరోచిత మరణం పొందిన వారి త్యాగాలు మనమంతా ఎప్పటికీ మరువ రాదని ఉప ముఖ్యమంత్రి అంజాద్ బాష నేటి యువతకు హితబోధ చేశారు. స్థానిక పీఎస్సీ అండ్ కేవీఎస్సీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో 77వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు మంగళవారం కన్నుల పండువగా జరిగాయి. ఈ వేడుకలకు ఉప ముఖ్యమంత్రి, జిల్లాఇంఛార్జి మంత్రి అంజాద్‌బాషా ముఖ్యఅతిథిగా పాల్గొని జాతీయ పతాకావిష్కరణ చేసి వందనం చేశారు. ఈ వేడుకల్లో పార్లమెంట్ సభ్యులు పోచా బ్రహ్మానంద రెడ్డి, జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్, ఎమ్మెల్సీ ఇషాక్ బాషా, ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్‌రెడ్డి, శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి, నందికొట్కూరు ఎమ్మెల్యే తోగూర్ ఆర్థర్, మార్క్ ఫెడ్ చైర్మన్ పి.పి.నాగిరెడ్డి, జిల్లా వ్యవసాయ మండలి చైర్మన్ వంగాల భరత్‌కుమార్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ మాబున్నిసా, ఏఎస్పీ వెంకట రాముడు, డిఆర్ఓ పుల్లయ్య పట్టణ ప్రముఖులు, ఆయా శాఖల జిల్లా అధికారులు, పాఠశాలల విద్యార్థులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు. ఈ సదర్భంగా జిల్లా కలెక్టరు డా.మనజిర్ జిలాని సమూన్, ఏఎస్పీ వెంకట రాముడులతో కలిసి పెరేడ్ మైదానాన్ని ఉప ముఖ్యమంత్రి పరిశీలించారు. అనంతరం వివిధ ప్లాటూన్లు మార్చ్ ఫాస్ట్ నిర్వహించాయి. ఈసందర్భంగా జిల్లాలో అమలు చేస్తున్న ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అంజాద్‌బాషా సందేశమిస్తూ ఈజిల్లాలో పుట్టి పెరిగి ఈ ప్రాంత ప్రజల్లో స్వాతంత్రోద్యమ స్ఫూర్తి కలిగించిన ఉయ్యాలవాడ నరసింహారెడ్డి, గోసాయి వెంకన్న, వడ్డే ఓబన్న, నంద్యాల కాదరబాద్ నర్సింగరావు, ఆంధ్రతిలక్ గాడిచెర్ల హరిసర్వోత్తమరావు, యాఖ్యారి స్వామిరెడ్డి, పెండేకంటి వెంకటసుబ్బయ్య, బీవి సబ్బారెడ్డి, గుత్రం వెంకటరెడ్డి, గామాగో వంటి మహనీయులందరికీ ఈసందర్భంగా ఘన నివాళులు అర్పించాలన్నారు. ఉత్తమ సాంస్కృతిక ప్రదర్శనలు ప్రదర్శించిన పాఠశాల విద్యార్థులు, శకటాల ప్రదర్శనకు మంత్రి చేతుల మీదుగా బహుమతులు అందచేశారు.

భూగర్భ, బ్యాంకు కార్యాలయాలపై ఎగరని త్రివర్ణ పతాకం

విశాలాంధ్ర - బేతంచెర్ల రూరల్ : పట్టణంలోని పలు బ్యాంకులు,గనులు,భూగర్భశాఖ కార్యాలయంలో 77 స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని త్రివర్ణ పతాక జెండాని సంబంధిత అధికారులు ఎగరవేయలేదు.దాదాపు 200 ఏళ్ల బ్రిటిష్ పాలకుల ఆగడాలు, వికృత చర్యలైన తుపాకీగుండ్లు, ఉరి కంబాలకుబలై, ఎంతో మంది మహనీయులు అమరులైన తర్వాత వారి త్యాగ ఫలితంగా ఏర్పడిన రోజే స్వాతంత్ర్య దినోత్సవం. ఈసారాంశం తెలియని భారతపౌరుడు ఉండకపోయినా, వాటిని పాటించడంలో మాత్రం విఫలమౌతున్నారన్నది అక్షరసత్యం. గనులు,భూగర్భ శాఖాధి కారులైతే ట్రాక్టర్,లారీ యజమానులు ఒక్క టన్ను ముడిసరుకు ఎక్కువ వేసుకున్నా,సంబంధిత యజమానులకు వేలకు వేలు జరిమానా వేసి, భయ బ్రాంతులకు గురిచేస్తారు. పలు ప్రభుత్వ, ప్రైవేటు బ్యాంకులైన యూనియన్, కేడిసిసి, హెచ్‌డిఎఫ్సి, ఆంధ్రప్రగతి గ్రామీణబ్యాంకులు, ముత్తూట్ ఫైనాన్స్, శ్రీరామ, ఫైవ్‌స్టార్ ఫైనాన్స్‌ల్లో వంటి వాటిల్లో పౌరులు రుణాలు తీసుకొని సకాలంలో 1,2 కంతులు చెల్లించకపోయినా వారి ఇండ్ల దగ్గరకు పోయి మర్యాద తీస్తుంటారు. సకాలంలో రుణాలు చెల్లించపోయినా మర్యాదలు తీయడం, అధికలోడ్‌తో వెళ్లే వాహనాలకు భారీ జరిమానా వేయడం వంటి స్వేచ్ఛా సంకల్పం ఎక్కడి నుండి వచ్చింది,బ్రిటిష్ పాలకులు నుండి విముక్తి పొందాక, స్వతంత్ర భారతంలో అన్న ఇంగిత జ్ఞానం మరిచితే ఎలా అంటూ పట్టణ ప్రజలు బహిరంగంగానే విమర్శించడం గమనార్హం. ఇదే విషయంపై పలుబ్యాంకుల అధికారులు, గనుల అధికారులతో ఫోన్‌లో సంప్రదించగా మేము ఎప్పుడూ జెండాను ఎగిరించడం లేదని కొందరు, ఊరులో లేమని మరికొందరు, సంబంధింత జిల్లా కార్యాలయంలోనే రెండు రోజులుఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలుడం హాస్యాస్పదం. ఇదే పొంతలేని సమాధానం లోన్లు తీసుకున్నపౌరులు,అధికలోడ్ వేసుకున్న వాహన యజమానులు చెబితే మాకు చట్టం ఉంది, మేము చర్యలు తీసుకుంటాం అంటూ కేసులు పెట్టడానికి సంబంధిత అధికారులు వెనుకాడరు. ఆచట్టం స్వాతంత్ర్య దినోత్సవం తర్వాత మనపెద్దలు ఏర్పాటు చేసిన చట్టమే కదా ? మువ్వన్నెల జెండా ఎగరవేయని మీకా చర్యలు తీసుకునే అధికారం అంటూ పట్టణ ప్రజలు బహిరంగంగానే విమర్శిస్తుండడం కొసమెరుపు.ఈ ఘటనపై సంబంధిత శాఖల ఉన్నతాధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేసి చూడాలి మరీ.!

వాడవాడలా రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

చాగలమర్రి : విద్యార్థినుల ప్రదర్శన

ఆత్మకూరు: మదరాసా కమిటీ అధ్వర్యంలో జెండా ప్రదర్శన

డిపాల్ ఉన్నత పాఠశాల విద్యార్థుల ప్రదర్శన

విశాలాంధ్ర - నెట్‌వర్క్ : జిల్లా వ్యాప్తంగా 77 స్వాతంత్ర దినోత్సవ వేడుకలు పురస్కరించుకొని ప్రతి భారత పౌరుడు తమకు సమీపంలోని పాఠశాల, ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు చేరు కొని తమదేశం పట్ల ఉన్న భక్తిభావం చాటుకున్నారు. అక్కడి ప్రముఖులు, ముఖ్యులు, అధికారులు, నాయకుల చేతుల మీదుగా వాడవాడల మువ్వన్నెల జెండాను ఎగురవేసి గౌరవ వందనం అనంతరం మన స్వాత్రంత్యం రావడానికి గల నాయకుల వీరత్యాగాలు జ్ఞప్తి చేసుకున్నారు. అనంతరం మిఠాయిలు పంపిణీ చేశారు.

ఉయ్యాలవాడ : విద్యార్థికి బహుమతి అందజేస్తున్న దృశ్యం

బనగానపల్లె : మిట్టపల్లె పాఠశాలలో

ఆత్మకూరు: వైసీపీ కార్యాలయంలో జెండా ఎగరేస్తున్న నాయకులు

అవుకు : విద్యార్థులకు సందేశమిస్తున్న ఎంపీపీ చల్లా

డోన్ : జెండా ఆవిష్కరణ గావిస్తున్న దృశ్యం

నందికొట్కూరు : పురపాలక సంఘం కార్యాలయంలో

ఉత్తమ సేవలకు తగిన గుర్తింపు వేళ

విశాలాంధ్ర - నంద్యాల : యనంద్యాల జిల్లా పీఎస్సీ అండ్ కెవిఎస్సి ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో మంగళవారం 77 వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల యందు వివిధ ప్రభుత్వ శాఖల్లో ఉత్తమ సేవలు అందించిన అధికారులకు, ఉద్యోగులకు ప్రశాంసాపత్రాలు జిల్లా ఇన్చార్జి మంత్రి అంజాద్ బాషా, కలెక్టర్ డాక్టర్ మనజీర్ జిలాని సమూన్ చేతుల మీదుగా అందజేశారు. నంద్యాల మున్సిపాలిటీలో అరుగురికి ఉత్తమసేవ ప్రశంసాపత్రాలను అతిధుల చేతుల మీదుగా అందుకున్నారు. నంద్యాల మున్సిపల్ కమిషనర్ రవిచంద్రా రెడ్డి ఉత్తమ సేవ ప్రశంసాపత్రం అందుకున్న సందర్భంగా పలువురు అభినందించారు.

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్ : 77వ

స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, నంద్యాల జిల్లా ఇన్చార్జి అంజాద్‌భాష, జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానిల చేతుల మీదుగా మంగళవారం ఎస్సై కృష్ణమూర్తి ప్రశంసాపత్రం అందుకున్నారు. పోలీస్‌శాఖలో శాంతిభద్రతలపై ప్రత్యేక దృష్టి సాధించడంతో పాటుగా ప్రజలకు ఫ్రెండ్లీ పోలీస్‌సేవలు అందిస్తూ ముందుకెళ్తున్న ఆత్మకూరు ఎస్సై కృష్ణమూర్తికి పోలీస్ శాఖకు ప్రత్యేక గౌరవం దక్కించుకున్నారు. ఆత్మకూరు పోలీస్ సబ్ డివిజన్ అధికారి డి.ఎస్.పి. శ్రీనివాసరావు, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నాగభూషణంలకు ఎస్సై కృష్ణమూర్తి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

విశాలాంధ్ర - రుద్రవరం : ప్రభుత్వం

ప్రవేశపెట్టిన పలు సంక్షేమ పథకాలు ప్రజలకు చేరేలాగా అహర్నిశలు కృషిచేసి ఉత్తమ మండల అభివృద్ధి అధికారిగా ప్రభుత్వం మధుసూదన్ రెడ్డిని ఎంపిక చేయడంతో మంగళవారం జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాన్ సామున్ చేతుల మీదుగా ఆయన ఉత్తమ అవార్డు ప్రశంసా పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

విశాలాంధ్ర - బనగానపల్లి : రాష్ట్ర వ్యాప్తంగా సీఎం జగన్మోహన్ రెడ్డి చేపడుతున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో ముందున్న బనగానపల్లె మండలం ఉత్తమ మండల ప్రజా పరిషత్తుగా ఎంపికైంది. ఈ మేరకు మంగళవారం జరిగిన 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ఉత్తమ మండల పరిషత్ అవార్డును అందజేశారు. నంద్యాల జిల్లా కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో నంద్యాల ఇంచార్జి మంత్రి, మైనార్టీ శాఖామాత్యులు అంజాద్ బాషా, జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సామూన్ చేతుల మీదుగా బనగానపల్లె ఎంపీడీవో ఎన్ శివరామయ్య ఈ అవార్డును అందుకున్నారు.

ఈ సందర్భంగా ఎంపీడీవో శివరామయ్య మాట్లాడుతూ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సహకారంతో మండల కేంద్రంతో పాటుగా నియోజకవర్గ పరిధిలోని గ్రామపంచాయితీల్లో ఆయా శాఖల అధికారుల సమన్వయంతో మండలంలో సంపూర్ణ స్థాయిలో ప్రభుత్వం అందిస్తున్న వివిధ సంక్షేమ, పలు అభివృద్ధి పనులను చేపట్టినట్లు తెలిపారు. ఎమ్మెల్యే కాటసాని మండల అభివృద్ధి పట్ల చూపుతున్న చొరవ, నిధుల కేటాయింపు వంటి అంశాల్లో ఎక్కడా జాప్యం లేకుండా సత్వర పరిష్కారం కారణంగానే ఈ అవార్డు లభించిందని అన్నారు. మండలంలోని ఆయా శాఖల అధికారులు, సిబ్బంది సహకారంతోనే ఈ అవార్డు తనకు దక్కిందని, తనకు సహకరించిన ప్రతిఒక్కరికీ ఎంపీడీవో కృతజ్ఞతలు తెలిపారు.

ప్రతిభావంతులకు నగదు అందజేత

విశాలాంధ్ర - నందికొట్కూరు : మండల పరిధిలోని బిజినవేముల గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సర్పంచ్ రవి యాదవ్ అధ్యక్షతన 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు సమక్షంలో గతేడాది పది పరీక్షలలో ఉత్తమ ప్రతిభ కనపరిచిన పాఠశాల విద్యార్థులకు అనవాయితీగా ఇచ్చే నగదు ప్రోత్సాహకాన్ని కొనసాగిస్తూ విద్యార్థిని, విద్యార్థులకుసర్పంచ్ రవి యాదవ్ బహుమతులు వరుసగా రూ.10000, రూ. 5000, రూ. 3000 ల చొప్పున విద్యార్థులకు ప్రోత్సాహకర నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

వైకాపా యువ నాయకుడికి పితృవియోగం

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : మండలంలోని చింతలాయపల్లి గ్రామానికి చెందిన వైకాపా యువ నాయకులు నీలం సంజీవ కుమార్ రెడ్డి తండ్రిగారైన నీలం హనుమంత్ రెడ్డి (55)గుండెపోటుకు గురై కోలుకోలేక మృతి చెందారు. కుటుంబ సభ్యులు వివరాల మేరకు రెండు రోజుల క్రితం హనుమంత్ రెడ్డికి గుండెపోటు రావడంతో తాడిపత్రి ఆస్పత్రికి తరలించారు. అక్కడి వైద్యుల సూచనల మేరకు సోమవారం మరింత మెరుగైన చికిత్స కోసం అనంతపురంలోని ప్రైవేట్ హాస్పిటల్ కి తరలించారు. చికిత్స పొందుతున్న సమయంలో రాత్రి మరోసారి గుండెపోటు రావడంతో హనుమంత్ రెడ్డి మృతి చెందినట్లు తెలిపారు. పార్థివ దేహాన్ని మంగళవారం స్వగ్రామానికి తరలించడంతో పలువురు ప్రముఖులు నివాళులర్పించారు. వైకాపా మండల కన్వీనర్ అంబటి గురివి రెడ్డి, సర్పంచులు ఎస్వి నారాయణరెడ్డి, లక్ష్మీనారాయణ, ఎర్రగుడి సర్పంచ్ కంబగిరి స్వామి, నాయకులు వీఆర్ వెంకటేశ్వర్ రెడ్డి, ఎర్రగుడి వెంకటేశ్వర్ రెడ్డి, చంద్రమోహన్ రెడ్డి,విజయ్ తదితరులు హనుమంత్ రెడ్డి పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

చదరంగం జట్టు ఎంపిక పోటీలు

విశాలాంధ్ర - నంద్యాల : ఆంధ్ర చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వ హించనున్న రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనే 13 సంవత్సరాల లోపు ఓపెన్, బాలికల నంద్యాల జిల్లా జట్టు క్రీడాకారులను ఎంపిక చేయడం కోసం మంగళవారం స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని జిల్లా చెస్ అసోసియేషన్ నిర్వహణలో స్థానిక నెరవాటి ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఆవరణలో చదరంగం పోటీలు నిర్వహించారు. ఈసందర్భంగా జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో నంద్యాల చెస్ అసోసియేషన్ అధ్యక్షులు, ఐఎమ్ఏ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ రవికృష్ణ, నెరవాటి ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ నెరవాటి కృష్ణ, సాయిరోహిత్ అతిథులుగా పాల్గొని పోటీలను లాంఛనంగా ప్రారంభించారు. ఆంధ్రచెస్ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి రామసుబ్బారెడ్డి పర్యవేక్షణలో నిర్వహించిన ఈ పోటీలలో 100మంది చదరంగం క్రీడాకారులు నంద్యాల జిల్లా వివిధ ప్రాంతాల నుండి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ రవికృష్ణ మాట్లాడుతూ చదరంగం క్రీడాకారులు ఏకాగ్రత, క్రమశిక్షణతో క్రమం తప్పని సాధన చేస్తే విజయాలు క్రీడాకారుల సొంతమవుతాయన్నారు. ఈకార్యక్రమంలో నంద్యాల పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపల్ ప్రనాలి, చదరంగం శిక్షకులు జిల్లా కార్యవర్గ సభ్యుడు ఇమామ్, వ్యాయామ ఉపాధ్యాయులు రాజా చక్రవర్తి, క్రీడాకారులు, క్రీడాకారుల తల్లిదండ్రులు, శిక్షకులు తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల సేవలు మరువరానివి

విశాలాంధ్ర -ఉయ్యాలవాడ : గ్రామీణ ప్రాంతాల్లో ఏ చిన్న సంఘటన జరిగినా తక్షణమే స్పందిస్తూ ఆయా గ్రామాలకు చేరుకొని ఎలాంటి ఘర్షణలు చోటు చేసుకోకుండా చూస్తున్న పోలీసుల సేవలు మరవరానివని మండలాధ్యక్షురాలు బుద్దా భాగ్యమ్మ అన్నారు. మంగళవారం 77వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ సత్యనారాయణ, ఏఎస్ఐ రామకృష్ణారెడ్డితో పాటు పోలీస్ సిబ్బందికి ఎంపీపీ సొంత నిధులు వ్యయం చేసి ఒక జత యూనిఫామ్ దుస్తులు అందజేశారు. కార్యక్రమంలో మండల వైఎస్సార్సీపీ కన్వీనర్ బుద్దా చంద్రమోహన్ రెడ్డి, నర్సిపల్లె గ్రామ సర్పంచ్ పల్లె గురుప్రసాద్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

E.Procurement Tender Notice

Dhone municipality, poola Bazar, Dhone
Telephone No.08516-223281,
e-mail id: mc.dhone@cdma.gov.in

E Tender

Tender Notification No :- Tender notice No.07,08,9,22, 23, 24,25, and 26/GGMP/2022-23, 33 to 35,38 and 40/GGMP/2022-23, 01,02,03,04 and 06/CMDF/2022-23, 04 and 05/General Fund/2023-2 Dt.15/08/23 of **Dhone Municipality.**

Name of the Grant	Gadapa Gadapaku Mana Prabhutvam CMDF 2022-23. General Fund 2023-24
Name of Works	GGMP Nos 05, 3rd call GGMP Nos 05, 4th call GGMP Nos 03, 6th call CMDF Nos 05, 6rd call General Fund Nos 02,2nd Call
Last date and time of receipt of Tenders	31.8.2023 Time 04:30 P.M

E-Tender Website :https://tender.apreprocurement.gov.in
E-mail ID for Clarifications/Communications mc.dhone@cdma.gov. in
Note : Any addendum/corrigendum/bid clarifications/ time extension shall be issued on the website only. No separate press notification shall be issued contact No s: **9949583708 & 9949599373.**

Further details can be seen @e.procurement market place at www.temder.aprocurement.gov.in

Sd/R.Venkatarami Reddy,
Commissioner Dhone municipality

విశాలాంధ్ర కర్నూలు
www.visalaandhra.com
కర్నూలు, బుధవారం 16, ఆగస్టు 2023

ప్రజల మధ్య కులాల చిచ్చు పెడుతున్నారు

విశాలాంధ్ర- కర్నూల్ సిటీ : దేశంలో బిజెపి ప్రభుత్వ పాలకులు ప్రజల మధ్య కులాల చిచ్చు పెడుతున్నారని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎస్ మునెప్ప, అంగన్వాడి వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి జె.లలితమ్మలు విమర్శించారు. 77వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా మంగళవారం స్థానిక ఏఐటీయూసీ జిల్లా కార్యాలయంలో జాతీయ పథకాన్ని ఎస్ మునెప్ప ఆవిష్కరించారు. సందర్భంగా ఎస్ మునెప్ప,జె లలితమ్మలు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న మతోన్మాద విధానాలను ఎండగట్టారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ నగర కార్యదర్శి జి.చంద్రశేఖర్ డిప్యూటీ సెక్రెటరీ రామాంజనేయులు,ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు ఆర్ కృష్ణారెడ్డి ఈశ్వర్ రెడ్డి, జయరాం రెడ్డి,కార్మిక సంఘం నాయకులు బిసి రహిమాన్,మల్లన్న,కృష్ణ,మహమ్మద్,బతుకమ్మ,హెూటల్ వర్కర్స్ యూనియన్ నాయకులు పురుషోత్తం,నాగేంద్ర,అయ్యన్న, బువ్వమ్మ,చిన్నఅనుమంతు,హనుమన్న,లక్ష్మన్న పాల్గొన్నారు.

దేశ అభివృద్ధికి అందరూ కృషి చేయాలి

సీపీఐ రాష్ట్రకార్యదర్శి వర్గ సభ్యులు పి.రామచంద్రయ్య

విశాలాంధ్ర-పత్తికొండ: నియోజకవర్గ కేంద్రమైన పత్తికొండలో 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు మంగళ వారం ఘనంగా నిర్వహించారు. సిపిఐ కార్యాలయంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులుపి.రామచంద్రయ్య జాతీయ పతాకాన్ని ఆవిష్కరించగా, వైఎస్ఆర్ సీపీ కార్యాల యంలో ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి, తెదేపా కార్యాలయంలో జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ బత్తిన వెంకటరాముడు,ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో మోహన్ దాస్, తహసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ విష్ణు ప్రసాద్, పోలీస్ స్టేషన్ ఆవరణంలో సీఐ మురళీమోహన్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో కవిత, వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలలు, పాఠశాలలలోజాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి.రామచంద్రయ్య, ఎమ్మెల్యే శ్రీదేవి మాట్లాడుతూ బ్రిటిష్ పాలకుల నుండి భారతదేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో మహానుభావులు ప్రాణ త్యాగం చేసిన ఫలితంగానే భారతదేశానికి స్వేచ్ఛ వాయువులు లభించాయని కొనియాడారు. ప్రతి ఒక్క భారతీయుడు జాతీయ పతాకాన్ని గౌరవించాలని, స్వాతంత్ర్య సమరయోధులను ఆదర్శంగా తీసుకొని వారి అడుగుజాడల్లో నడుచుకుంటూ,దేశ అభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కర్నూలు జిల్లా సిపిఐ మాజీ జిల్లా కార్యదర్శి పి.భీమలింగప్ప, సిపిఐ మండల కార్యదర్శి డి.రాజా సాహెబ్, పట్టణ కార్యదర్శి రామాంజనేయులు, జిల్లా సమితి సభ్యులు సురేంద్ర కుమార్,కారన్న,తిమ్మయ్య, సిపిఐ ప్రజాసంఘాల నాయకులు, వైఎస్ఆర్సిపి జిల్లా అధికార ప్రతినిధి శ్రీరంగడు, మండల కన్వీనర్ కారం నాగరాజు, తెలుగుదేశం పార్టీ నాయకులు, ప్రభుత్వ,ప్రైవేటు కళాశాలల ప్రిన్సిపాల్ లు, ప్రధానోపాధ్యాయులు, విద్యా కమిటీ చైర్మన్ లు, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

టీడీపీతోనే మహిళలకు సంక్షేమం, అభివృద్ధి

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తేనే మహిళలకు సంక్షేమం, అభివృద్ధి ఉంటాయని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి టి.జి భరత్ అన్నారు. మంగళవారం నగరంలోని మౌర్య ఇన్ లోని ఆయన కార్యాలయం ఎదుట మహాశక్తి చైతన్య రథాన్ని ఆయన మహిళలతో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం టిజి భరత్ మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వం వస్తే మహిళలకు అన్నివిధాలా మేలు జరుగుతుందన్నారు. చంద్రబాబునాయుడు మొదటి విడత మేనిఫెస్టోలో మహిళల కోసం తీసుకొచ్చిన పథకాలను వివరించారు. మహాశక్తి చైతన్య రథం ద్వారా ప్రజల్లోకి ఈ పథకాలను బలంగా తీసుకువెళ్లాలని మహిళలకు సూచించారు. ఈ పథకాల ద్వారా మహిళలకు ఆర్థికంగా చేయూత అందుతుందన్నారు. వచ్చే ఎన్నికల్లో చంద్రబాబు ముఖ్యమంత్రి అయితే ప్రజలందరి భవిష్యత్తు మారుతుందన్నారు. మహిళలు వాడవాడలా తిరిగి ప్రజల్లో చైతన్యం తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అబ్జర్వర్ శ్రీనివాసమూర్తి, మహిళా నేతలు ముంతాజ్, సంజీవ లక్ష్మి, మారుతీ శర్మ, రాజ్యలక్ష్మి, శాంతమ్మ, విజయలక్ష్మి, సౌభాగ్యమ్మ, మున్ని, పద్మావతమ్మ, హయత్, తదితర నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మరో స్వాతంత్ర పోరాటానికి సిద్ధం కావాలి

విశాలాంధ్ర - కల్లూరు : ప్రజలు కాంగ్రెస్ శ్రేణులు మరో స్వాతంత్ర పోరాటానికి సిద్ధం కావాలని కాంగ్రెస్ డిసిసి అధ్యక్షుడు లక్ష్మీ నరసింహ యాదవ్ పిలుపునిచ్చారు. మంగళవారం పాణ్యం నియోజకవర్గం కల్లూరు మండలం దామోదర సంజీవయ్య భవన్ నందు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి 77వ భారత స్వాతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. లక్ష్మీ నరసింహ యాదవ్ అశోక చక్ర సంహిత త్రివర్ణ జాతీయ పథకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా లక్ష్మి నరసింహ యాదవ్ మాట్లాడుతు 15 ఆగస్టు 2023న, తన ప్రభుత్వం గడచిన తొమ్మిదేళ్లలో ఏమి సాధించిందో ప్రజలకు నివేదించడం కంటే, ప్రధాని మోదీ వక్రీకరణలు, అబద్ధాలు, అతిశయోక్తులు మరియు అస్పష్టమైన వాగ్దానాలతో నిండిన ఎన్నికల ప్రసంగం చేశారు. నేడు కేంద్రంలో బిజెపి రాష్ట్రంలో వైకాపాలన రాజ్యాంగ పునాదులు కదులుతున్నాయి. ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడింది. గాంధీ వారసులకు గాడ్సే వారసులకు మధ్య సైద్ధాంతిక పోరాటం జరుగుతుంది. అందువల్ల మరో స్వాతంత్ర పోరాటానికి దేశ ప్రజలు కాంగ్రెస్ శ్రేణులు సంసిద్ధం కావాలని లక్ష్మీ నరసింహ యాదవ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు బాలస్వామి , జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు నాగలింగం, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు పటాన్ అబిబ్ ఖాన్, పాణ్యం నియోజకవర్గ కోఆర్డినేటర్ సభ్యుడు సాంబశివుడు , జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్,కల్లూరు మండలం అధ్యక్షుడు దస్తగిరి, కల్లూరు మండలం బీసీ సెల్ అధ్యక్షులు శేఖర్,రఘు, శ్రీనాథ్ , అమర్ , రమణ, షైక్షవలి, మరియు మిగతా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల

విశాలాంధ్ర - దేవనకొండ రూరల్ : మండల కేంద్రమైన సిపిఐ

కార్యాలయం ముందు జాతీయ పతాకాన్ని ఎగురవేస్తున్న సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కె.మద్దిలేటి శెట్టి,ఈకార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.నభిరసూల్ సిపిఐ మండల కార్యదర్శి నరసరావు, తిమ్మప్ప తుకారామ, అశ్వద్ధామ, హరిచంద్ర, విద్యార్థి యువజన సంఘాల నాయకులు భాస్కర్, సురేంద్ర, రామంజి, బాషా,సుల్తాన్,బడేసాహెబ్, నాగరాజు,రామలక్ష్మన్, కార్మిక సంఘాల నేతలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - ఆదోని : 77వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా ఆదోని

సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్, మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ శాంత, మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి పతాకావిష్కరణ చేసి, జాతీయ జెండాకు వందనం చేశారు. పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించిన సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్,సతీమణి కాప్రెల్ అరోరా. ఈ కార్యక్రమంలో తాసిల్దారు వెంకటలక్ష్మి, డిప్యూటీ తాసిల్దార్లు రజనీకాంత్ రెడ్డి, వలిభాషా, డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వేర్ వేణు సూర్య, మున్సిపల్ ఇంజనీర్ నాగభూషణం రెడ్డి, కౌన్సిలర్లు రఘునాథ్‌రెడ్డి,వసిం,పోలీస్,కార్యాలయపు సిబ్బంది పాల్గొన్నారు.

విశాలాంధ్ర - ఆదోని రూరల్ : పంద్రాగస్టు 77వ దినోత్సవ వేడుకలు నియోజకవర్గంలో హట్టహాసంగా కొనసాగాయి. మంగళవారం సిపిఐ పార్టీ కార్యాలయం ముందు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు అజయ్ బాబు పతాకావిష్కరణ చేపట్టారు.పట్టణంలోని ఎంపీడీవో,ఎమ్మార్వో, ఇస్వి,తాలూకా,పెద్ద తుంబలం పోలీస్ స్టేషన్, కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రభుత్వ ,ప్రైవేటు విద్యాసంస్థలు,ప్రభుత్వ,ప్రైవేటు రంగాలలో ఆయా కార్యాలయాల ముందు జాతీయ జెండాను ఆవిష్కరించడం జరిగింది.సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి కుమారస్వామి అధ్యక్షతన జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి అజయ్ బాబు మాట్లాడుతూ బ్రిటిష్ పాలకులకు ఎదురొడ్డి పోరాటాలు జరిపి, దేశానికి స్వాతంత్రం తీసుకొచ్చిన ఎందరో మహానుభావులు అశువులుభాషరని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి సుదర్శన్, ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి ఓబి.నాగరాజు,మాజీ మండల కార్యదర్శి బసాపురం గోపాల్, ఏఐటియుసి పట్టణ అధ్యక్ష,కార్యదర్శులు భీమేష్,వెంకన్న,షేక్షావలి,హుస్సేన్,హర్షద్,మరాఠిగిరి,నాగరాజు,రవి, గోవిందు,చందు పార్టీ ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య ఉద్యమంలో కమ్యూనిస్టులది పాత్ర కీలకం.. కామ్రేడ్ బి.గిడ్డయ్య

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : స్వాతంత్ర్య ఉద్యమంలో కమ్యూనిస్టుల పాత్ర కీలకమైనదని , బ్రిటీష్ పాలకులు కమ్యూనిస్టులపై అనేక కుట్రకేసులు బనాయించి జైళ్ళలో బంధించారని సీపీఐ జిల్లా కార్యదర్శి బి గిడ్డయ్య అన్నారు. మంగళవారం సీపీఐ జిల్లా కార్యాలయ ఆవరణంలో 77వ స్వాతంత్ర దినోత్సవ జాతీయ జెండాను జిల్లా కార్యదర్శి కామ్రేడ్ బి గిడ్డయ్య ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి సీపీఐ నగర కార్యదర్శి పి రామకృష్ణారెడ్డి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కార్యదర్శి కామ్రేడ్ బి.గిడ్డయ్య మాట్లాడుతూ సీపీఐ 1925 సంవత్సరం డిసెంబర్ 25న దేశంలో ఆవిర్భవించిన నాటినుండి రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా మన దేశాన్ని పరిపాలిస్తున్న బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్రం కావాలని స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొన్న భారత కమ్యూనిస్టు పార్టీ నాయకులు అనేక కుట్ర కేసులను ఎదుర్కొని జైళ్ళలో అనేక సంవత్సరాలు జైలు జీవితం గడిపారు మీరట్ కాన్పూర్ కుట్ర కేసులను ఎదుర్కొని బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొన్నారన్నారు. మతోన్మాద బిజెపి ప్రభుత్వం వారి ఆరాధ్య దైవమైన వీరసావర్కర్ బ్రిటిష్ పాలకుల బూట్లు నాకి పెన్షన్ పొందినటువంటి నీచ చరిత్ర గలిగిన వ్యక్తిని దేశభక్తులమని చెప్పుకుంటున్నారని విమర్శించారు.దేశభక్తుల ముసుగులో అనేక రాష్ట్రాలలో మతం పేరుతో కులం పేరుతో మైనారిటీల పైన క్రిస్టియన్ల పైన దళితుల పైన రోజురోజుకు దాడులు పెరిగిపోతున్న ఒకపక్క మణిపూర్ రాష్ట్రం

హర్యానా రాష్ట్రం తగలబడుతున్న పట్టించుకోనటువంటి ఈ బిజెపి పాలకులు ఏమనాలో అర్థం కావడం లేదన్నారు. 77వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా మతోన్మాదానికి వ్యతిరేకంగా బిజెపి ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సీనియర్ నాయకులు కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ కే జగన్నాథం ,జిల్లా సహాయ కార్యదర్శి కామ్రేడ్ ఎస్ మునెప్ప, నగర సహాయ కార్యదర్శి మహేష్ ,చంద్రశేఖర్ ,విశాలాంధ్ర బ్యూరో శ్రీనివాసులు గౌడ్ ,నగర కార్యవర్గ సభ్యులు నాగరాజు, కుమార్ ,ఖాజా హుస్సేన్, బీసన్న, అన్వర్ ,నల్లన్న, విద్యార్థి యువజన సంఘాల నాయకులు కారుమంచి ,శీను, శ్రీరాములు ,శరత్ ,మునుస్వామి ,బాబయ్య ,రామచంద్ర కుమార్ ,రాజా మల్లికార్జున, మహిళా నాయకులు అమీనాభి, ఇర్మియ ,గిడ్డారెడ్డి ,రామాంజి తదితరులు పాల్గొన్నారు.

కోనేరు రంగారావు భూ కమిటీ సిఫార్సులను అమలు చేయాలి

విశాలాంధ్ర - దేవనకొండ రూరల్ : కోనేరు రంగారావు భూ కమిటీ సిఫార్సులను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. నబి రసూల్ డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం దేవనకొండ మండల మహాసభలకు ఆయన ముఖ్యఅతిథిగా స్థానిక సిపిఐ కార్యాలయంలో మంగళవారం జరిగిన ఈ మహాసభలకు అధ్యక్షత వర్గంగా వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు రామ్ లక్ష్మణ్ వ్యవహరించారు. ఈ సందర్భంగా ఎమ్. నబిరసూల్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో భూమిలేని ప్రతి వ్యవసాయ కార్మికునికి ఒక హెక్టార్ భూమి పంపిణీ చేయటానికి కావాల్సినంత ప్రభుత్వ భూమి ఉందని వెంటనే కోనేరు రంగారావు భూ కమిటీ సిఫారసులు అమలు చేయాలని కోరారు. భూమికోసం పేదలు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. జగనన్న కాలనీలో మౌలిక సదుపాయాలు లేవని తక్షణం వసతులు కల్పించి గృహ నిర్మాణం కోసం లబ్ధిదారులకు సిమెంటు, ఇసుక ఉచితంగా సరఫరా చేసి ఐదు లక్షల రుణాన్ని మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రస్తుత ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలు తో పాటు గ్రామాలను అభివృద్ధి చేయాలని కోరారు. వ్యవసాయ కార్మిక సంఘం సాధించిన విజయాలలో భాగంగానే సంక్షేమ

కార్యక్రమాలు ఈ రాష్ట్రంలో అమలు జరుగుతున్నాయని తెలిపారు.

వ్యవసాయ కార్మిక సంఘం (బికెఎంయూ) మండల నూతన కమిటీ ఎన్నిక : మండల అధ్యక్షులుగా జక్కల హరిచంద్ర, ఉపాధ్యక్షులుగా నాగరాజు, రామ్ లక్ష్మణ్, మండల కార్యదర్శిగా చాకలి కృష్ణ, సహాయ కార్యదర్శులుగా ఉరుకుందు, ఈరన్న కోశాధికారిగా గుడిమరాళ్ళ తుకారాం లతో పాటు 23 మందిని కౌన్సిల్ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సిపిఐ మండల కార్యదర్శి ఎం. నరసరావు తెలిపారు.

ఘనంగా 77వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : స్థానిక పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్‌లో 77వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసన సభ వ్యవహారాలు, నైపుణ్యాభివృద్ధి ,శిక్షణ శాఖా మాత్యులు జిల్లా ఇంఛార్జ్ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు.మంగళవారం పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్ లో ఏర్పాటు చేసిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో రాష్ట్ర ఆర్థిక,ప్రణాళిక,వాణిజ్య పన్నులు,శాసన సభ వ్యవహారాలు, నైపుణ్యాభివృద్ధి మరియు శిక్షణ శాఖా మాత్యులు మరియు జిల్లా ఇంఛార్జ్ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ ముఖ్య అతిథిగా పాల్గొని పోలీసు గౌరవ వందనం స్వీకరించి, జాతీయ పతాకావిష్కరణ గావించారు.అనంతరం మంత్రి వర్యులు బుగ్గన రాజేంద్ర నాథ్ జిల్లా కలెక్టర్ డా.జి.సృజన, జిల్లా ఎస్పీ జి.కృష్ణ కాంత్‌తో కలిసి కవాతు వాహనం నుండి సాయుధ దళ పరిశీలన చేశారు..ఏ ఆర్, సివిల్ పోలీస్, ట్రాఫిక్ పోలీస్, హెూమ్ గార్డ్స్, ఫైర్, స్కౌట్స్ అండ్ గైడ్స్ ప్లాటూన్లు మార్చ్ ఫాస్ట్ నిర్వహించాయి.రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలో చేపట్టి, అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు జిల్లా ఇంచార్జి మంత్రి వర్యులు బుగ్గన రాజేంద్రనాథ్ సందేశాన్ని చదివి వినిపించారు.అనంతరం ప్రభుత్వానికి మెరుగైన సేవలదించిన అధికారులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలను మంత్రి వర్యులు అందచేశారు.వేడుకల్లో జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, కర్నూలు ఎంపీ డా.సంజీవ్ కుమార్, కర్నూలు ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్, కోడుమూరు ఎమ్మెల్యే సుధాకర్, కర్నూలు నగర మేయర్ బి.వై.రామయ్య, జేసి నారపురెడ్డి మౌర్య, సెబ్ అదనపు ఎస్పీ కృష్ణ కాంత్ పటేల్, ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్, గ్రంధాలయ సంస్థ చైర్మన్ సుభాష్ చంద్రబోస్, మాజీ ఎంపీ బుట్టా రేణుక స్వాతంత్ర్య సమర యోధుల కుటుంబాలు, విద్యార్థులు,ప్రజలు, జిల్లా, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

బ్రిటీష్ జనతా పార్టీ(బిజెపి)నుండి మైనార్టీలకు స్వాతంత్ర్యం రాలేదు

విశాలాంధ్ర - కర్నూలు : భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన దేశంలో నేడు బ్రిటీష్ జనతాపార్టీకి (బీజేపీ) ప్రభుత్వం నుండి మైనారిటీలకు స్వాతంత్ర్యం రాలేదని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ఎన్ రసూల్ విమర్శించారు. మంగళవారం ఓర్వకల్లు మండల కేంద్రంలో 77వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు.సీపీఐ మండల కార్యదర్శి పెద్దింటి సుధాకర్ అధ్యక్షత జరిగిన కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ ఎన్ రసూల్ ముఖ్యఅతిథిగా పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరణ చేయడం జరిగింది. సీపీఐ మండల సహాయ కార్యదర్శి మహబూబ్బాషా ,ఆటో యూనియన్ నాయకులు వలి అఖిల్ చిన్న రఫీ,వెంకటేశ్వర్లు, నాయకలు, తదితరులు పాల్గొన్నారు.

తంగరడోణ టెంకాయాల వేలం

విశాలాంధ్ర - ఆస్పరి : మండల పరిధిలోని తంగరడోన గ్రామంలో కొలిచేవారికి కొంగు బంగారంగ వీరాలజీల్లుతున్న శ్రీ చింతల ముని, నల్లారెడ్డి స్వామిల దశమి ఉత్సవాలను పురస్కరించుకొని మంగళవారం దేవాలయం ఆవరణంలో నిర్వహించిన టెంకాయల వేలంపాటను ఆస్పరి గ్రామానికి చెందిన సంజన్న రూ.2 లక్ష 2వేలకు వేలం పాడి దకించుకున్నారు. ఈ వేలంపాటలో ఇద్దరు పాటదారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త పార్వతీ మాట్లాడుతూ ఈనెల 25, 26వ తేదీలలోచింతలముని, నల్లారెడ్డి స్వాముల దశమి ఉత్సవాల సందర్భంగా ఈ వేలంపాటుని నిర్వహించామన్నారు. గత సంవత్సరం టెంకాయలు వేలంపాట లక్ష 96 వేలుకు పోగా ఈ ఈ సంవత్సరం రూ. 2 లక్ష 2వేలకు వేలం పాడి పోవడం జరిగిందన్నారు. దీంతో ఈ సంవత్సరం దేవాలయానికి 6వేలు అదనంగా ఆదాయం సమకూరిందన్నారు. ఉత్సవాల్లో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో రిటైడ్ వీఆర్వో సీతారామి రెడ్డి, మాజీ సర్పంచ్ గోపాల్ రెడ్డి, గ్రామ పెద్దలు వెంకన్న, పులికొండ, రంగన్న, దస్తగిరి, వెంకటేష్, కృష్ణ మూర్తి, శివప్ప,?రంగముని, నల్లన్న తదితరులు పాల్గొన్నారు.

రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

విశాలాంధ్ర-కర్నూల్ సిటీ: కర్నూల్ నియోజకవర్గం వ్యాప్తంగా

77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. ప్రభుత్వ,ప్రభుత్వేతర, విద్యాసంస్థలు ఆయా కాలనీలలో జాతీయ పతాకవిష్కరణ చేపట్టారు. కర్నూల్ నగర మేయర్ బివై.రామయ్య నగరపాలక సంస్థ కార్యాల యంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వందనం చేశారు. కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సంజీవ్ కుమార్ ఎంపీ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వందనం చేశారు. టిడిపి కర్నూల్ పార్లమెంటు జిల్లా అధ్యక్షులు బిటి నాయుడు కర్నూలు టిడిపి జిల్లా కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ చైర్ పర్సన్ ఎస్వీ విజయమనోహరి కేడీసీసీ బ్యాంకు జిల్లా కార్యాలయంలో, ఏపీఎస్పీడీసీఎల్ కర్నూల్ సర్కిల్ పర్యవేక్షణ అధికారి ఎం.ఉమాపతి కర్నూల్ విద్యుత్ భవన్ కార్యాలయంలో, జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ రంగారెడ్డి జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. రవీంద్ర విద్యాసంస్థల వ్యవస్థాపక అధ్యక్షులు జి పుల్లయ్య అబ్బాస్ నగర్ రవీంద్ర పాఠశాలలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. నారాయణ పాఠశాలలో ఏజీఎం రమేష్ కుమార్ మాధవ నగర్ నారాయణ పాఠశాలలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. లయన్స్ జిల్లా అడిషనల్ క్యాబినెట్ సెక్రెటరీ లయన్ డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ వెంకటరమణ కాలనీ కెఎస్ఆర్ పాఠశాలలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఆయా కాలనీలో వార్డ్ కార్పొరేటర్లు, ప్రైవేట్ విద్యాసంస్థలు, స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు జాతీయ జెండాను ఎగరవేశారు.

ఉత్తమ సేవలకు ప్రశంసా పత్రాలు

విశాలాంధ్ర - కర్నూల్ వైద్యశాల : కర్నూలు పెరేడ్ గ్రౌండ్‌లో 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని కర్నూలు సర్వజన ప్రభుత్వ వైద్యశాలలో గుండె మరియు ఊపిరితిత్తుల శాస్త్ర చికిత్స నిపుణులు, డిప్యూటీ సూపర్డెంట్ డాక్టర్ ప్రభాకర్ రెడ్డి చేసిన సేవలకు గుర్తింపుగా ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి చేతుల మీదుగా ఉత్తమ ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల సూపరిండెంట్ డాక్టర్ వెంకట రంగారెడ్డి, సిఎస్ఆర్ఎమ్ఓ డాక్టర్ వెంకటేశ్వరరావు ,ఆర్ఎంవో డాక్టర్ వెంకటరమణ ,వివిధ వార్డుల విభాగాధిపతులు హెచ్వోడీస్ మరియు హాస్పిటల్ సిబ్బంది తదితరులు సన్మాన గ్రహీత కు అభినందనలు తెలిపారు.

విశాలాంధ్ర - కర్నూలు వైద్యశాల : కర్నూలు నగరంలోని కొండారెడ్డి బురుజు దగ్గర ఉన్న పేరేడ్ గ్రౌండ్లో 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. జిల్లాలోని వివిధ గ్రామపంచాయతీల పరిధిలలో అభివృద్ధి చేసిన వివిధ పనులకు గుర్తింపుగా మంగళవారం

జరిగిన 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో జిల్లా పంచాయతీ అధికారి టి.నాగరాజు నాయుడు కు ఉత్తమ ప్రశంస పత్రాన్ని ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ శాఖ మంత్రివర్యులు,బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి చేతుల మీదుగా ఉత్తమ అవార్డు అందుకున్నారు. ఈ వచ్చిన సందర్భంగా డిపిఓ నాగరాజు నాయుడు మాట్లాడుతూ ఈ అవార్డు రావడం వెనక జిల్లాలోని వివిధ మండలాల్లో , గ్రామాలలో పనిచేస్తున్న అనధికారుల కృషి ఫలితంగానే ఈ అవార్డు వచ్చిందని ఆయన అన్నారు. డిపిఓ నాగరాజు నాయుడు కు ఈ ఉత్తమ ప్రశంసా పత్రం రావడం పట్ల జిల్లాలోని వివిధ మండలాల అధికారులు మరియు ఆఫీసు సిబ్బంది తదితరులు ప్రత్యేకమైన అభినందనలు తెలిపారు.

విశాలాంధ్ర - వెల్దుర్తి రూరల్ : స్థానిక పోలీసుస్టేషన్ నందు హెడా కానిస్టేబుల్గా విధులు నిర్వహిస్తున్న నర్సిరెడ్డి, హెూంగార్డు కృష్ణలకు ఆగష్టు 15స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా ఎస్పి కృష్ణకాంత్ చేతుల మీదుగా కర్నూలు నగరంలోని పోలీసు పెరేడ్ గ్రౌండ్ నందు వారు చేసిన

సేవలకుగాను ఉత్తమ ప్రశంస పత్రాలను అందుకున్నారు.

విశాలాంధ్ర - వెల్దుర్తి : మండల పరిధిలోని పుల్లగుమ్మి అంగన్ వాడి సెంటర్ మూడు అంగనవాడి సెంటర్ శిరీష మంగళవారం ఎస్పీ బంగ్లాలో జరిగినటువంటి గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ టీచర్ అవార్డు శ్రీ శిశు సంక్షేమ శాఖ రీజినల్ డిప్యూటీ డైరెక్టర్ పద్మజ మేడం గారి చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. అందుకు ప్రాజెక్టులోని సిడిపిఓ లు సూపర్వైజర్లు అంగనవాడి వర్కర్స్ హెల్పర్లు శిరీషకు అభినందనలు తెలిపారు.